క్లుప్తంగా

సీసీపై చర్యలు తీసుకోవాలి

చింతపల్లి : మండల పరిధిలోని నసర్లపల్లి క్లస్టర్ వీవోఏలను వేధిస్తున్న సీసీ వెంకటరమణపై చర్యలు తీసుకోవాలని శనివారం వీవోఏలు ఏపీఎం విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వీవోఏలు మాట్లాడుతూ తమను అకారణంగా వేధిస్తూ, వేతనాలు రాకుండా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వినతిపత్రం అందజేసిన వారిలో నెల్వలపల్లి, నసర్లపల్లి, వెంకటంపేట, తిరుమలాపురం గ్రామాల వీవోఏ తదతరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు లింగయ్య యాదవ్ రాజీనామా

మిర్యాలగూడ : మండల కాంగ్రెస్ పార్టీలో ఇటీవల కాలంలో జరుగుతున్న పరిణామాలతో మనస్తాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్ల లింగయ్యయాదవ్ తెలిపారు. శనివారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ తనకు పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, మర్యాద ఇవ్వకపోగా అవమానించి అగౌరవపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవమానాలను భరించలేక కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

ల్యాప్‌టాప్ అందజేత

దేవరకొండ : మండలంలోని నసర్లపల్లికి చెందిన విష్ణుకు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ అమిత్‌రెడ్డి గిఫ్టు ఏ స్మైల్ కింద శనివారం ల్యాప్‌టాప్ అందజేశారు. అనంతరం అమిత్‌రెడ్డి మాట్లాడుతూ టాలెంట్ ఉంటే అంగవైకల్యం అడ్డురాదని, భవిష్యత్‌లో విష్ణు మరింత ఎదగాలని ఆకాంక్షించారు. అయితే విష్ణు సోషల్ మీడియాలో చాలా చురుగ్గా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్తుండడంతో మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ల్యాప్ టాప్ అందజేశారు. వారి వెంట పలువురు బీఆర్‌ఎస్ నాయకులున్నారు.

రైతుల ఇబ్బందులు తొలగించాలి

మిర్యాలగూడ : ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోవడానికి మిల్లుల వద్దకు వెళ్తే ఐటీ దాడుల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, రైతుల ఇబ్బందులను తొలగించాలని పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.మోసిన్ అలీ, ఏఎంసీ చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ వీరకోటిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టి బాబునాయక్, ఎంపీపీ బాలాజీనాయక్, బీఆర్‌ఎస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గేదె మృతి

- కారుకు తప్పిన ప్రమాదం

కొండమల్లేపల్లి : రోడ్డు ప్రమాదంలో గేదె మృతిచెందగా కారుకు ప్రమాదం తప్పింది. మాచర్ల నుంచి దేవరకొండకు వెళ్తున్న ఓ కారు మార్గమధ్యలో శనివారం రాత్రి కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ శివారులో ఓ గేదెను ఢీకొట్టింది. అనంతరం అదుపుతప్పి రోడ్డుకు ఎడమవైపు ఉన్న గ్రిల్స్‌ను బలంగా ఢీకొట్టినా ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో గేదె అక్కడికక్కడే మృతిచెందగా కారులో ఉన్న నలుగురు వ్యక్తులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

కించ పరిచే పోస్టులు పెట్టొద్దు

నాగార్జునసాగర్ : ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ఇతరుల కోసం యువకులు, పెద్దలు క్షణికావేశంతో సోషల్ మీడియాలో కించపరిచే పోస్టులు పెట్టి కేసులు పాలు కావొద్దని నాగార్జునసాగర్ సీఐ బీసన్న అన్నారు. శనివారం రాత్రి నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలో పలు పార్టీల గ్రామ పెద్దలు, యువకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో ఏ విధంగా ప్రవర్తించాలో తెలియజేయడంతో పాటు సైబర్ క్రైమ్ గురించి వివరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం తదితర మాధ్యమాల ద్వారా సోషల్ మీడియాలో ఇతరుల గౌరవానికి భంగం కలిగించే పోస్టులు పెట్టొదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సంపత్, నాయకులు బ్రహ్మానందరెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మందా రఘువీర్, కౌన్సిలర్ రమేశ్‌జీ, శంకర్, శివ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో విద్యార్థుల హాజరు తప్పనిసరి

గుర్రంపోడు : విద్యార్థుల హాజరును ప్రతి రోజూ డీఎస్‌ఈఎఫ్‌ఆర్‌సీ యాప్‌లో నమోదు చేయాలని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. శనివారం మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ స్థాయి ఉపాధ్యాయ శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్‌లో విద్యార్థుల హాజరు నమోదు బాధ్యత తరగతి ఉపాధ్యాయులదేనన్నారు. ప్రతి విద్యార్థి కనీస విద్యా సమర్థ్యాలు సాధించే లక్ష్యంగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. నూతనంగా కాంప్లెక్స్ హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన పి.గీత, ఎంఈఓ, టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీ మారం జగదీశ్వర్‌రెడ్డి, సీఆర్‌పీ వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి



నాగార్జునసాగర్ : కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి జైవీర్‌రెడ్డి

త్రిపురారం : కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్దదేవులపల్లి, నర్లకంటిగూడెంలలో తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడారు. అనంతరం పెద్ద దేవులపల్లి ఎంపీటీసీ అంబటి రాము, గుండెబోయిన నగేష్ యాదవ్ ఆధ్వర్యంలో 40కుటుంబాల బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి జానారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఎంపీపీ గౌరవ సలహాదారు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, నరేష్, ఉప సర్పచ్ శ్రీనివాస్, నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, యాదగిరి, వెంకటయ్య, రవి, బాలకృష్ణ, నాగరాజు, సైదులు, సైదులు, ఖలీల్, మునీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీల నియామకం

మండలంలోని పెద్ద దేవుల పల్లి గ్రామంలో మాజీ మంత్రి జానారెడ్డి కాంగ్రెస్ పార్టీ కమిటీలకు కార్యకర్తలను నియమించారు. సాగర్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా నాయిని సంతోష్ కుమార్, త్రిపురారం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా అంబటి కృష్ణ, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా కొండేటి సైదులు, పెద్దదేవులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చందనబోయిన గణేష్, యూత్ అధ్యక్షుడిగా సిగం జానయ్యలను నియమించి నియామక పత్రాలు అందజేశారు.

బీఆర్‌ఎస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

పెద్దవూర : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ కుటుంబ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ



పెద్దవూర : మాట్లాడుతున్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి రమ్యారావు, చిత్రంలో జైవీర్‌రెడ్డి

రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, సీఎం కేసీఆర్ సోదరుడు కుమార్తె రమ్యారావు అన్నారు. శనివారం మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హామీలన్నీ అమలు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు అవుతాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పాల్తీతండా, పర్వేదుల, జయరాంతండా, కేకేతండా, బాసోనిబావితండా, పులిచర్ల, ఊట్లపల్లి, గేమ్యానాయక్‌తండా, పోతునూరు, సంగారం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరి, పర్వేదుల సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, శిశుపాల్‌రెడ్డి, బీరెడ్డి బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జైవీర్ రెడ్డిని గెలిపించుకోవాలి

త్రిపురారం : నాగార్జున సాగర్ ఎమ్మెల్యేగా కుందూరు జైవీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని త్రిపురారం ఎంపీపీ అనుముల పాండమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలో యువజన సంఘం నాయకులతో కలిసి గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరిక

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ ఆధ్వర్యంలో సాగర్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో మున్సిపాలిటీ ఎస్సీ సెల్ మసీదు రాము, గోవిందు, హనుమంతు, వెంకటేశ్వర్లు, రవి, పి.ఆనంద్‌పాల్, రామాంజనేయులు, తమ్మిశెట్టి నర్సింహారావు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి

- దేవరకొండ బీజేపీ అభ్యర్థి లాలునాయక్

దేవరకొండ : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రంలో సాధ్యమని దేవరకొండ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండ మండల పరిధిలోని గొల్లగూడ, కొర్రతండాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దేవరకొండకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలన అంతం చేసేందుకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల సంక్షేమం పరుగులు తీస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దావ శ్రీను, నక్క వెంకటేష్‌యాదవ్, పబ్బు సైదులు, మల్లేష్, జల్దా భాస్కర్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ : ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి లాలునాయక్

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ : నియోజకవర్గంలో భాస్కర్‌రావు పదేళ్లుగా చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరడం సంతోషంగా ఉందని బీఆర్‌ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. పట్టణంలోని 38వ వార్డు బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ పెరుమాళ్ల జోజి ఆధ్వర్యంలో వినోభానగర్, ముత్తిరెడ్డికుంటకు చెందిన సుమారు 300మంది కాంగ్రెస్, సీపీఎంలకు రాజీనామా చేసి సిద్ధార్థ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ అయోధ్య, మట్టయ్య, చిన్నప్ప, అశోక్, పాల్గొన్నారు.

భాస్కర్‌రావును గెలిపించాలని సతీమణి ప్రచారం

మిర్యాలగూడ : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావును గెలిపించాలని ఆయన సతీమణి జయ ఎన్నికల ప్రచారం చేశారు. శనివారం పట్టణంలోని నాగార్జుననగర్ కాలనీలో, ముత్తిరెడ్డికుంట తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో ముందంజలో ఉందని, ఇలానే అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఎమ్మెల్యే భాస్కర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పత్తిపాటి సంజాతన వాట్ తదితరులు ఉన్నారు.



నాగార్జునసాగర్‌లో ప్రచారం చేస్తున్న భాస్కర్‌రావు సతీమణి జయ

ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

హాలియా : నేటి సమాజంలో ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం స్థానిక కేజీబీవీ పాఠశాల్లో నిర్వహించిన స్వరక్ష దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలు తమనుతాము రక్షించుకునేలా ఉన్నటువంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిల్డ్రన్స్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181, పోలీస్ హెల్ప్‌లైన్ 100 నంబర్లను వినియోగించుకోవాలని బాలికలకు సూచించారు. మానవ అక్రమరవాణా, నేటి వ్యవస్థీకృత నేరం, లైంగిక వేధింపులకు గురికాకుండా ఉండాలని, యోగ, ధ్యానం, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ హైమావతి, సూపర్‌వైజర్ రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్వరక్ష అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి

రైతు పక్షపాత ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి

- నాగార్జునసాగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి భగత్

నిడమనూరు : రైతు పక్షపాత బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరిగి గెలిపించుకోవాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్ అన్నారు. మండలంలోని గుంటిపల్లి, ఎర్రబెల్లి, మారుపాక, ఎర్రగూడెం, వెంకటాపురం, ఊట్కూర్, నందికొండవారిగూడెంలలో శనివారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిసి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఎర్రబెల్లిలో గ్రామంలో ప్రచారం చేస్తుండగా అక్కడి మహిళలు తమకు అభివృద్ధి ఫలాలు అందడం లేదని భగత్‌ను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ట్రికార్ చైర్మన్ రాంచంద్రనాయక్, జెడ్పీవైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ బొల్లం జయమ్మ, పాల్గొన్నారు.

చదువుపై ఆసక్తి కోసమే 'తొలిమెట్టు'

మిర్యాలగూడ అర్బన్ : పిల్లల్లో మానసిక వికాసంతో పాటు చదువుపై ఆసక్తి పెంచేందుకు పిల్లల కోసం తొలిమెట్టు కమ్యూనిటీ మూమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య, ఎంఈఓ బాలాజీ నాయక్ అన్నారు. కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని గాంధీపార్క్ పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువులో వెనకబడిన పిల్లలను గుర్తించి వలంటీర్లను ఏర్పాటు ఏసి వారిని చదువుతో పాటు మానసిక వికాసంలోట ముందజంలో ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. లెంటర్లను ఏర్పాటు చేసి వారిని చదువుతో పాటు మానసిక వికాసంలో ముందంజలో ఉండేలా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో 15మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని వారికి ప్రతి శనివారం ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా కార్యక్రమాలు రూపొందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిల్లల కోసం తొలిమెట్టు కమ్యూనిటీ మూమెంట్ కో ఆర్డినేటర్ వీరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళావతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి, నరేష్ తదతరులు పాల్గొన్నారు.

రైతులను నిలువు దోపిడీ చేస్తున్న మిల్లర్లు



రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్ : ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను తక్కువ ధరకు తీసుకుని రైస్ మిల్లర్లు రైతులను నిలువు దోపిడీకి గురిచేస్తున్నారని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల పరిదిలోని యాద్గాపల్లి వద్ద గల పలు రైస మిల్లులను సందర్శించిన అనంతరం రైతులతో దరలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐటీ దాడులను సాకుగా చూపి గతంలో రూ. 2780 కొన్న వరి ధాన్యాన్ని రూ.2200 లకు కుదించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నీటి ఎద్దడిని తట్టుకుని బోర్లు, బావుల కింద సాగు చేసి పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లు వ్యాపారులు దోచుకోవడం దారుణమని వాపోయారు. అధికారులు, ప్రజా ప్రతినిదులు ఎన్నికల పనిలో నిమగ్నం కావడంతో రైస్ మిల్లర్లు తమ ఇష్టానుసారం ధరలను నిర్ణయిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన రైతులకు న్యాయం చేయకుంటే రైతు సంఘం ఆధ్వర్యంలో రైతును కలుపుకుని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కంచర్ల శ్రీరాంరెడ్డి, గార్లపాటి రామచంద్రారెడ్డి, బంటు వెంకటయ్య, జానపాటి మల్లయ్య, వెంకన్న, రామలింగం, శ్రీరాములు, గోవిందు, రమేష్, లింగస్వామి తదితరులున్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

దేవరకొండ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి అన్నారు. శనివారం కళాశాలలో నిర్వహించిన స్వాగతోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుండే లక్ష్య సాధనకు విద్యార్థులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పలువురు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామరాజు, అధ్యాపకులు శారదాదేవి,లింగారెడ్డి, కోటయ్య, ప్రభాకర్, మకట్‌లాల్, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రవి

బాధిత కుటుంబానికి పరామర్శ



ఆర్థిక సాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

హాలియా : మండలంలోని పంగవానికుంట గ్రామానికి చెందిన బుర్రి చిన్న ఇద్దయ్య, రాములమ్మ మనవరాలు కావ్యకు నరాలు చచ్చుబడి లేవలేని స్థితిలో రెండేళ్లుగా మంచానికే పరిమితమైంది. ఈ విషయాన్ని వంగాల భాస్కర్‌రెడ్డి ద్వారా తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం పంగవానికుంట గ్రామానికి వెళ్లి బాధితురాలు కావ్యను పరామర్శించారు. ఆమె ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాండురంగారెడ్డి బాధితురాలు కావ్యకు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగేండ్ల కృష్ణారెడ్డి, షేక్ ముస్తాఫా, అఖిల్‌రెడ్డి, గోవిందరెడ్డి, సంపత్, సురభి సతీష్, నరేందర్‌రెడ్డి, కోటేష్, శివానందరెడ్డి, పాల్గొన్నారు.